తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
27 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# మంత్రి శ్రీధర్ బాబు పై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

## ○సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - మాజీ విప్ ఆరెపల్లి మోహన్

## ○బీఆర్ఎస్ నేతల ఆరోపణల పై కాంగ్రెస్ ఫైర్



**కరీంనగర్ బ్యూరో, జూన్ 26 (జనంసాక్షి) :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, రాష్ట్ర ప్రభుత్వం పై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ మండిపడ్డారు. గురువారం నగరంలోని కెమిస్ట్ భవన్ లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, ఆర్ జిపిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పుల అంజన్ ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకారపు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, ఎన్.ఎస్.యు ఐ రాష్ట్ర నాయకులు పోతారం సురేందర్ తదితరులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీలో అవకతవకలు జరిగాయని, మంత్రి శ్రీధర్ బాబు అవినీతికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీధర్ బాబు పై చేసిన ఆరోపణలపై మీ వద్ద సాక్ష్యాలు ఉంటే బహిరంగ పరచాలని, అవినీతిని రుజువు చేసినట్లయితే రాజకీయాల నుండి శాశ్వతంగా వైదొలుగుతానని, నిరూపించనట్లయితే జీవన్ రెడ్డి రాజకీయాల నుండి తప్పుకుంటారా అని ఆరెపల్లి మోహన్ సవాల్ విసిరినారు. ధైర్యం ఉంటే 2016 నుండి మంథని ప్రాంతంలో ఇసుక దందా ఎవరు ప్రారంభించారో రుజువు చేయాలని అన్నారు. ఇసుక మాఫియాను విచ్చలవిడిగా కొనసాగించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడు ఎకరాల భూమి ఏమైందని, దళితులకు ఇందిరాగాంధీ హయాంలో ఇచ్చిన భూములను తీసుకొని స్మశాన వాటికల్లో రైతు వేదికలు నిర్మించిన సంగతి నిజం కాదా అని నాడు కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జీవన్ రెడ్డి ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు తండ్రితో పని చేశానని చెప్పుకుంటూ ఆయనను టార్గెట్ చేస్తూ, మాట్లాడుతున్నారని, శ్రీధర్ బాబు నిజాయితీ గురించి జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు జీవన్ రెడ్డి గత చరిత్ర ఒకసారి గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కోల్పోతున్నామని, "ఎస్ ఐ ఆర్" పేరుతో నియోజకవర్గాల పర్యటన చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసు వెళ్లగకుతున్నారు. పుట్ట మధుకర్ అనే వ్యక్తి ఇసుక దోపిడీకి బ్రాండ్ అంబాసిడరని, నేటికీ ప్రతిపక్ష నాయకుడిగా ఇసుక కాంట్రాక్టర్లను, రోడ్డు కాంట్రాక్టర్లను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తికి వంత పడుతూ జీవన్ రెడ్డి మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. కాళేశ్వరంలో రెండు గేట్లు కుంగిపోతే దానిని చిన్నచూపు చూస్తూ ఏం నష్టం జరుగుతుందని హేళన చేస్తూ మాట్లాడుతున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం అని, 10 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకొని, సొంత ఖజానాకు తరలించి, అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు కాకపోవడానికి కారణం మీరు చేసిన అప్పులే అన్నారు. గ్రానైట్ క్వారీలలో బ్లాక్ మెయిల్‌కు పాల్పడి వసూలు చేసింది కేటీఆర్, హరీశ్ రావు కాదా? రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబు లాంటి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ, ఊరుకోం అని, మా కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తే మీరు తట్టుకోలేరన్నారు. ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం ఇవ్వడం ప్రజా వంచన అవుతుందా? బాధ్యతగల మంత్రిగా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు ఎంతో శ్రమిస్తున్నారని వెల్లడించారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణలో

# బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం..

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనంసాక్షి)**

ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడలోని వేములవాడ రూరల్ మండల మరియు పట్టణ పరిధికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అన్నారు.ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగించడం,మార్పులు, చేర్పులు, సవరణలు చట్టబద్ధంగా జరిగేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాలను సేకరించి దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేయించాలన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే,సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల,జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలన్నారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ వారు అసత్యపు ఆరోపణలో చేస్తున్నారన్నారు.అనునిత్యం అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ తూము మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,నాయకులు సాగరం వెంకటస్వామి సోమినేని కరుణాకర్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్ తో పాటు నాయకులు,బిఎల్ఎలు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా ఆరెపల్లి రాహుల్

**సుల్తానాబాద్,జూన్ 26(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాహుల్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయ్యారు.నియామక పత్రాన్ని టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.తన నియామకా నికి సహకరించిన రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే,రాజ్ ఠాకూర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కోర్డినేటర్ కొరివి అరుణ్ కుమార్ కి ఆరెపల్లి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.



## కరీంనగర్ ఎంఐఎం నాయకత్వానికి

# 'రాజ్యాధికార సమరభేరి' సభ ఆహ్వానం..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 26 (జనంసాక్షి) :** బహుజన వర్గాల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం మరియు రాజ్యాధికార లక్ష్యాల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జూలై 05న భువనగిరిలో నిర్వహించనున్న 'రాజ్యాధికార సమరభేరి' మహాసభకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సయ్యద్ గులాం హుస్సేన్ గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా పాల్గొని, బహుజనులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల రాజకీయ సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మైనారిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్షత్ బిన్ అలీ, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, నాయకులు మహబూబ్ అలీ, షోహబ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

○ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం..

○ మండల అధ్యక్షుడు సురేష్ కు కార్యకర్తల ఘన సత్కారం..



**చిగురుమామిడి జూన్ 27 (జనంసాక్షి):** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్ధాలపై,డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ నవ సమాజ నిర్మాణమే సామాజిక బాధ్యతగా పనిచేయాలని కోరారు. యువత బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నారు. అనంతరం మండల అధ్యక్షుడిగా నియామకమైన సురేష్ ను వాటి కార్యకర్తలు నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,మాజీడిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్,జిల్లా సీనియర్ నాయకులు వంగర మల్లేశం,సర్పంచ్ లు కాటం సంపత్ రెడ్డి,అలువాల శంకర్, నవాబుపేట ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందేమేకల పర్శారములు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు గోపాల్,షోషల్ మీడియా మండల అధ్యక్షులు జిల్లెల్ల రమేష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్,గ్రామశాఖల అధ్యక్షులు ఎలగందుల లక్ష్మన్,కనవేని శివ,తెలు వెంకన్న యాదవ్,నరాల రాజయ్య,వడియాల సుధాకర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు గోగురి మురహరి రెడ్డి,పుల లచ్చిరెడ్డి ,దోమ శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ ప్రసాద్,కతా తిరుపతి, కవ్వంపెల్లి సంజీవ్, దోమ తిరుపతి రెడ్డి, పోలు శ్రీనివాస్ ,బొమ్మగానీ వెంకటేశ్వర గౌడ్,దొబ్బల బాబు,రాజేశ్వర రెడ్డి,గజ్జల రాములు,భాలా కృష్ణ చారి,యువజన నాయకులు బోయిని ప్రశాంత్, రఘు బాబు,పోతర్ల శివంజనెయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా సంతోషబాబు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షునిగా రేగుల సంతోష్ బాబును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ శుక్రవారం రాష్ట్రంలోని జిల్లాల ఓబీసీ మోర్చా అధ్యక్షులను నియామకం చేయగా రాజన్న సిరిసిల్ల జిల్లా రేగుల సంతోష్ బాబు నియామక మయ్యారు. నా నియామకానికి సహకరించిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజక ఇంచార్జ్ చెన్నమనేని వికాస్, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఓబిసి లకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవలసిన సంక్షేమ పథకాలపై రాజీ లేని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగ ఓబీసీ మోర్చాను బలోపేతం చేస్తానన్నారు.

## తాటిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారి గాయాలు



**మల్యాల జూన్ 26 (జనం సాక్షి)** నూకపెల్లి గ్రామంలో కల్లు మండవలో కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కిన గీత కార్మికుడు కొత్తకొండ శ్రీనివాస్ చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద జారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు. నడుము భాగం,ప్రక్కటేముకలు ఫ్రాక్చర్ అయినట్లు డాక్టర్ నిర్ధారించారు.

## మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన నేతలు

**సుల్తానాబాద్,జూన్ 26(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోనీ, 8వ వార్డు అశోక్ నగర్ కు చెందిన బో గిరి రాములు అనారోగ్యంతో మరణించడంతో, శుక్రవారం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సింగిల్ విండోచైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు,తదితరులు పాల్గొన్నారు.



### గన్ముకుల లో వైభవంగా శ్రీ భవాని శంకర స్వామి

# ఆలయ వార్షికోత్సవం

### ఘనంగా కళ్యాణ మహోత్సవం

### ఆలయ కమిటీ చైర్మన్ జిన్నారపు శివకుమార్

**వీణవంక జూన్ 26( జనం సాక్షి)** వీణవంక మండలంలోని గన్ముకుల గ్రామంలోని శ్రీ భవాని శంకర స్వామి దేవాలయంలో 22వ వార్షికోత్సవ ఉత్సవ సందర్భంగా స్వామివారికి శుక్రవారం కళ్యాణ మహోత్సవం, అన్నదానం,గ్రామం పురవీధుల గుండా శివపార్వతుల రథోత్సవం వైభవంగా సాగింది. ఆలయ చైర్మన్ జిన్నారపు శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఉఈ కార్యక్రమాల్లో శ్రీ భవాని శంకర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ జిన్నారపు శివకుమార్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళా భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ రూరల్, జూన్ 26 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో రూరల్, టౌన్ పరిధికి చెందిన బీఎల్ఏలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా, అనర్హుల పేర్లను తొలగించేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకోవడంలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

**అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి:**

వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు పాల్గొన్నారు.



# దేశాయి బీడీ ఫ్యాక్టరీని మెట్ పల్లి నుండి కోరుట్ల కు తరలించవద్దు

## తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

**మెట్ పల్లి, జూన్ 26(జనం సాక్షి )**
మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని బీడీ ఫ్యాక్టరీని కోరుట్ల కు తరలించవద్దని మెట్ పల్లిలో యధావిధిగా కార్మికులకు పని కల్పించాలని బీడీ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు బీడీ యజమాన్యాన్ని కోరారు శుక్రవారం రోజున మెట్ పల్లి పట్టణంలో ని కార్మిక శాఖ అధికారి కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన పరిధిలో ని దేశయి బ్రదర్స్ లిమిటెడ్ బీడీ సెంటర్లో 45 బ్రాంచీలలో 2500 మంది ఫ్యాక్టరీలో బీడీ కార్మికులుగా ఉపాధి పొందుతున్నారు అన్నారు ఇదే ఫ్యాక్టరీలో 12 మంది బీడీ ప్యాకింగ్ వర్కర్లు పదిమంది మహిళా బీడీ చాటన్ వర్కర్లు మిగతా నెలసరి ఉద్యోగులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంటారన్నారు గత 35 సంవత్సరాలుగా మెట్ పల్లి లో నడుస్తున్న బీడీ ఫ్యాక్టరీని ఎలాంటి నోటీసు లేకుండా జులై 1 నుండి కోరుట్ల డివిజన్ కేంద్రమునకు తరలించుటకు బీడీ యజమాన్యం సొంత నిర్ణయం తీసుకుంది ఈ తప్పుడు ఆలోచన విధానం వలన బీడి టేకదారులు మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మండలాల చుట్టూ ఉన్న గ్రామాల నుండి బీడీ గంపలు 10 నుండి 35 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి తీసుకురావాల్సి ఉంటుంది అలాగే మహిళా బీడీ చెక్కర్స్, ప్యాకర్స్ వర్కర్స్ ఉదయం 8 గంటల డ్యూటీకి చేరుకోలేని పరిస్థితి, బస్సు షెల్టర్ కూడా అందుబాటులో లేని దుస్థితి ఉన్నది అన్నారు ఈ బీడీ ఫ్యాక్టరీ సెంటర్ తరలింపు వల్ల ఈ సెంటర్లో పనిచేసే వారందరికీ ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. యజమాన్యం వీరందరినీ బెదిరింపులకు గురి చేస్తూ పనులనుండి తొలగిస్తామని సెంటర్లు తరలింపును అడ్డుకున్న వారికి కంపెనీలు బంద్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ఇప్పటికే నాసిరకం ఆకుతో నష్టం ఉంది, అనేక రకాల పేరుతో కంపెనీ కోతలతో ఆర్థికంగా నష్టపోతున్న ఈ బీడీ కార్మికులకు మరో ఎదురు దెబ్బ మొదలైంది అన్నారు కావున ఇట్టి బీడీ ఫ్యాక్టరీని తరలిపోకుండా ఎప్పటిలాగే నడిపించాలని బీడీ టేకదారులు బిడి చాటన్ , బీడీ ప్యాకింగ్ వర్కర్స్ అలాగే బీడీలు చుట్టే కార్మికులు కోరుతున్నారని ఈ విషయంలో జిల్లా లేబర్ అధికారులు జోక్యం చేసుకొని బీడీ ఫ్యాక్టరీని తరలింపు నిలిపివేయాలని బీడీ కార్మికులకు ఆర్థికంగా నష్టపోకుండా చూస్తూ బీడీ యజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు లేనియెడల బీడీ కార్మికుల చేత ఆందోళన. ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎండి మౌలానా జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత ఉపాధ్యక్షులు మునుగోరి హనుమంతు, జిల్లా కోశాధికారి ఎండి ముక్రం, ఎండి అలీ, ఎండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.





# ఆంగ్ల ఉపాధ్యాయ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**శంకర్‌పట్నం, జూన్ 26 జనంసాక్షి**
శంకర్‌పట్నంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయ పోస్టును గంటల ప్రాతిపదికన (అవర్లీ బేస్డ్) భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.
అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 27, 29 తేదీల్లో తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జూన్ 30న అభ్యర్థులకు డెమో తరగతులు నిర్వహించి, వాటిలో చూపిన ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెలకు గరిష్ఠంగా రూ.18,200 వరకు వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ. ఇంగ్లీష్‌తో పాటు బి.ఎడ్. విద్యార్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలు, అనుభవ ధ్రువపత్రాలు (ఉన్నట్లయితే) సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.విద్యార్హతలు, బోధనా అనుభవం, డెమో తరగతిలో ప్రతిభ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ వివరించారు. అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మత సామరస్యానికి, త్యాగనిరతికి ప్రతీక అయిన పీరీల దర్శనం చేసుకున్న బాపురెడ్డి

కథలాపూర్ జూన్ 26 (జనం సాక్షి)
కథలాపూర్ మండల భూషణరావుపేట గ్రామంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు,హిందువులూ కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు.. సందర్బంగా తెలంగాణ ప్రజల మధ్య సఖ్యతను,ఐక్యతను,గంగా జమునా తెహజీబ్ ను చూపే సందర్భం రాష్ట్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటల సమృద్ధిగా పండి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిమరియు పీరీలకు దస్తీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేని వినోద రావు, కొత్తపల్లి శ్రీనివాస్, పురుకుటపు సంతోష్ రెడ్డి, బోద మాధవ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సుకుమార్ తదితరులు ఉన్నారు.



# ఎన్యుమరేషన్ ఫార్మ్ ను, బి ఎల్ ఓ కరెడ్ల రత్నమ్మ గ్రామస్తులకు అందిస్తుంది

**ముస్తాబాద్ జూన్ 26 (జనంసాక్షి)**
ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో చికోడు గ్రామంలో మ బిఎల్ఓ కరెడ రత్నమ్మ నుండి ఎన్యుమరేషన్ ఫామ్ స్వీకరించారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తు లకు అందిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



# ఘనంగా మొహర్రం వేడుకలు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనంసాక్షి)**
వేములవాడలో శుక్రవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అలంకరించిన పీర్లను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.అట్టి ఊరేగింపు రాజన్న ఆలయం ముందు చేరుకోగా హిందూ, ముస్లిం భక్తులు కుల మతాలకు అతీతంగా పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ దృశ్యాలు మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచాయి.మొహర్రం వేడుకలను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. చిన్నారులు కూడా ఎంతో ఆసక్తిగా పీర్ల ఊరేగింపును వీక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. వేములవాడలో ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య, సామరస్య వాతావరణంలో ఘనంగా జరిగాయి.



## జాతీయ మాలల ఐక్యవేదిక మాలలకు

# 5% రిజర్వేషన్ కాగితాలకే పరిమితం

### మాలల జిల్లా అధ్యక్షులు దోసల చందం..

**గంభీరావుపేట 25 జూన్ (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలకు 5% రిజర్వేషన్ కాగితాలకే పరిమితం: రోస్టర్ విధానంలో దగా.ఎస్సీ వర్గీకరణ అనంతరం గ్రూప్-3 కింద మాల, మాల ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఉద్యోగ నియామకాలలో ఆ రిజర్వేషన్ అమలు కావడం లేదని దోసల చంద్రం ఆరోపించారు. ఇటీవల విడుదలైన ముద్రా పరీక్షల ప్రయోగశాల, టీఎస్ఆర్టీసీ ఉద్యోగ నోటిఫికేషన్లలో మాలలకు ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రిజర్వేషన్ కేవలం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. నోటిఫికేషన్లలో రిజర్వేషన్ అమలు కాకపోవడంతో మాల యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని దోసల చంద్రం అన్నారు. జిల్లాల వారీగా నియామకాలు చేపడుతున్నప్పటికీ మాలలకు కనీస స్థాయిలో కూడా ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొన్నారు.రోస్టర్ విధానంలో మాలలను చివరి పాయింట్లలో ఉంచడం వల్ల వందల సంఖ్యలో పోస్టులు వచ్చినప్పుడే అవకాశం లభించే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ విధానాన్ని వెంటనే సవరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హెచ్చరించారు.



జనంసాక్షి



## వరుణుడు కరుణించాలంటూ బతుకమ్మ ఆటలతో దేవున్ని వేడుకున్న ఇల్లంతకుంట ఉపాధి హామీ కూలీలు

**ఇల్లంతకుంట జూన్ 26(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలంలో వరుణ దేవుడు కరుణించి మంచి వర్షాలు కురిపించాలని కోరుతూ ఉపాధి హామీ కూలీలు బతుకమ్మ ఆటలు ఆడి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు, కూలీలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంచి వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని మహిళా కూలీలు సంప్రదాయ బతుకమ్మ పాటలతో దేవున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిస్తే రైతులకు ఊరట లభిస్తుందని, వ్యవసాయ పనులు పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు.

## త్యాగానికి గుర్తుగా జరుపుకునే పండుగ మొహర్రం..
### మంచితనానికి, త్యాగానికి మొహర్రం ప్రతీక..

**ఇల్లంతకుంట జూన్ 26(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలములోని పలు గ్రామాల్లో పిరీల పండుగ ను ఘనంగా నిర్వహించారు. దాంట్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని కూడళ్ల వద్ద కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పీరీలను నిలబెట్టడం జరుగింది. చివరి రోజు గ్రామములో దేవుని పూనకాలతో ఆడుతూ పాడుతూ తమ యొక్క త్యాగాల ను స్మరిస్తూ భక్తుల తమ యొక్క మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాత్రి నిమజ్జనం చేయడం జరుగుతుందని మత పెద్దలు తెలిపారు. ఈ సందర్బంగా మండలములోని కందికట్కూర్ గ్రామంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.



## ఎస్ఐఆర్ ప్రత్యేక కార్యక్రమంలో బీజేపీ బీఎల్ఏగా తుంపల్లిలో చురుకైన భాగస్వామ్యం
### ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు సహకారం



**సిరికొండ జూన్ 26 (జనం సాక్షి):**
ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తుంపల్లి గ్రామంలో బీజేపీ బీఎల్ఏ చురుకుగా పాల్గొన్నారు. ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియలో భాగస్వామ్యం అవుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టారు. అలాగే జాబితాలో ఉన్న లోపాలు, తప్పులు, అనర్హుల పేర్లను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహిం చేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఎన్నికల సంఘానికి సహకరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా భావించి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, బూత్ స్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతోనే ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందుతుందని, ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పోరాడుదాం..




ఆర్మూర్,జూన్ 26(జనంసాక్షి):
డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి పోరాడాలని ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు అన్నారు. ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కే రన్ లో పాల్గొన్నారు. 2కే రన్ లో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా పతకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి,మత్తు పదార్థాల వల్ల ముఖ్యంగా యువత పెడదారిన పడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లల్లో ఎలాంటి మార్పులు కనిపించిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డి అడిక్షన్ సెంటర్ల ద్వారా సరైన మార్గంలో పెట్టే విధంగా కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పతినిధులు, రెసిడెన్షియల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి ఆది శ్రీనివాస్ పై దుష్ప్రచారం తగదు
### - డిసిసి ప్రధాన కార్యదర్శి జలపతి



రుద్రంగి జూన్ 26 (జనం సాక్షి)
ప్రజల మనిషిపై దుష్ప్రచారం తగదు తగదని,రాజకీయంగా ఎదుర్కోలేకనే వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై ప్రతిపక్ష పార్టీలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా జనరల్ సెక్రటరీ తుమ్ జలపతి అన్నారు. శుక్రవారం మానాల గ్రామంలో రిటైర్డ్ ఎడి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ లింగారెడ్డి, కార్యదర్శి జక్కు మోహన్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతూ వారి విశ్వాసాన్ని సంపాదించుకున్న వ్యక్తిపై నిదాన నిరాధారమైన ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మచ్చలేని నాయకుడని, పదవి వచ్చిన తర్వాత ప్రజలకు దూరమయ్యే నాయకుడు కాదని పేర్కొన్నారు. బెంజ్ కార్లలో తిరుగుతూ ప్రజలను దూరం నుంచి చూసే నాయకుడు కాదని, సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకుడని అన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ధాన్యం అక్రమ రవాణా కేసుతో ఆది శ్రీనివాస్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా కావాలనే ఆయన పేరును ఈ వ్యవహారంలోకి లాగేందుకు కొందరు ప్రతిపక్ష నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తికి కాంగ్రెస్‌తో సంబంధం ఉందనే కారణంతో ప్రభుత్వ విప్‌ను ఆ కేసుతో ముడిపెట్టడం సరైంది కాదని స్పష్టం చేశారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, ఎవరైనా తప్పు చేసి ఉంటే దర్యాప్తు సంస్థలు తమ పని తాము చేసుకుంటాయని అన్నారు. ఇట్టి దాన్యం అక్రమ రవాణాలో చల్మెడ హస్తం, కేటీఆర్ హస్తం ఎంతవరకు ఉందో నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఇంకోసారి మా నాయకుడి పైన తప్పుడు ఆరోపణ చేస్తే ఊరుకునేది లేదని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి జక్కు మోహన్, జక్కు వంశి, తిక్క భూమయ్య, ఉపసర్పంచ్ దాసరి అశోక్, జక్కుల లక్ష్మీనారాయణ, పండుగ గంగాధర్, కొండ రాజేందర్, బత్తుల వెంకటి, మంజుల రాజు నాయక్, సంతోష్ నాయక్, మదన్, గంగాధర్ నాయక్, రాజు నాయక్, దాసరి శేఖర్, తూమ్ తిరుపతి, శివ, తిరుపతి, భూమయ్య పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశ్యలు శ్రమిస్తున్న సర్పంచ్ దంపతులు
### సర్పంచ్ కుటుంబ సభ్యులను విమర్శించడం సరికాదు

**ముత్తారం జూన్ 26(జనంసాక్షి)**
ముత్తారం, మండలం ఓడేడ్ గ్రామ పంచాయితీలోని వెంకటేశ్వర్ల పల్లిలో సర్వే నంబర్ 402 జరగుతున్న భూ వివాదంలో గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ని రాజకీయ స్వలాభం కోసమని విమర్శించడం సిగ్గు. చేటని బెల్లంకొండ సుమన్ తో పాటు గిరిజనలు హెచ్చరించారు ఈ సందర్భంగా వారు తమ తాతల తండ్రుల నుండి ఆ భూమిని సాగుచేసుకున్నామని గుర్తు చేశారు. గతంలో కూడా ఈ భూమిపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు కలేక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చామని కానీ ఏ అధికారి కూడా తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తూ తమకు న్యాయం చేయడం కోసం పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశ్యలు కష్ట పడుతున్న సర్పంచ్ దంపతులను విమర్శించడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని తమకు న్యాయం చేసేవిధంగా సహకరించాలని కోరారు.

**పదవులు కొత్తేం కాదు**
సర్పంచ్ దంపతులకు పదవులు కొత్తేం కాదని వారు పదవుల కోసం ఏ రోజు పాకులడలేదని ప్రజలు కిషన్ రెడ్డి నీ సర్పంచ్ ఎంపీటీసీ గా కవితను ఎంపీటీసీ గా ప్రస్తుతం సర్పంచ్ గా ఎన్నుకున్నారని ప్రజల కోసం పనిచేసే దంపతులను విమర్శించే ముందు మీ స్థాయిని గుర్తుంచు కోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమం లో కూన దేవేందర్ రాజేందర్ బద్రి లతో తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలి: సీఐ రవీందర్



**రుద్రంగి జూన్ 26 (జనంసాక్షి):** యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఉన్నత భవిష్యత్తును పొందాలని చందుర్తి సీఐ రవీందర్ అన్నారు. రాజన్న సిరిసిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కేరళ స్కూల్ విద్యార్థుల తోకలిసి సీఐ రవీందర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరా చౌక్ నుండి పోలీస్టేషన్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టం వివరించి మత్తు పదార్థాల నిర్మూలాన కోసం విద్యార్థులచే సీఐ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవితం పెంపొదించుకోవా లని, యువత గంజాయి, కొకైన్, ఆల్కహాల్ బారిన పడకూడదని మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే 1908 కి గాని పోలీస్ లకు గాని సమాచారం అందించాలని కోరారు. రాష్ట్రం లో మాదకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాదును విజయవంతం చేయాలి: చుంచు బాబు



**ముస్తాబాద్ జూన్ 26 (జనం సాక్షి)** ఈనెల 29న హైదరాబాదులోని ఐ. అండ్ పి ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు కట్కూరి మల్లేశం, అధ్యక్షులు కార్యపురం గంగన్న పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల ఉపాధ్యక్షులు చుంచు బాబు మాట్లాడుతూ దళిత, గిరిజన జర్నలిస్టులు సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులను చిన్నచూపు చూస్తూ కనీసం జిల్లాలలో ఆక్టివేషన్ కమిటీ మెంబర్ కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. ఇప్పుడు కూడా అక్రిడీటేషన్ రాష్ట్రంలో వివిధ మండలాల్లో పనిచేస్తున్నటువంటి ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ఇవ్వకుండా ఉన్నంత వర్గాల జర్నలిస్టులను మాత్రమే ఇస్తున్నారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్ జారీ విషయంలో దళిత గిరిజన జర్నలిస్టులపై సామాజిక వివెక్ష చూపిస్తూ కార్డుల పంపిణీ తీవ్ర అన్యాయం చేస్తున్నారని . జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వమిస్తున్నటువంటి రాయితీలు కూడా వర్తించడం లేదు. రైల్వే పాస్ ఇవ్వడం లేదు టోల్గేట్ పాస్ ఇవ్వడం లేదు. ఈ భారతదేశంలో జీతం లేని సేవ చేస్తున్నారంటే అది ఒక్క ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు మాత్రమే నాయకులు గానీ ప్రభుత్వాలు గానీ జర్నలిస్టులకు మేము ఇది ,చేస్తున్నాం అది చేస్తున్నామని చెప్పుడు వరకే పరిమితం అయింది, ఇప్పటికైనా ఐ.అండ్ .పి.ఆర్ కమిషనర్ గారు ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు బాబు, కొల్లూరి శంకరయ్య, కొమ్ము మహేష్ బాబు, జంగ బాలకృష్ణ, పెద్ది గార దేవరాజు, సంతోష్ కుమార్, పాల్గొన్నారు.




# బదిలీపై వెళ్లిన మార్కెట్ కార్యదర్శి ని సన్మానించిన ఏఎంసీ చైర్మన్

**రుద్రంగి జూన్ 26( జనం సాక్షి )** రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్యదర్శి సత్యనారాయణ బదిలీపై వెళ్లగా స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్కెట్ యార్డులో తమ సేవలు మర్చిపోలేనివని కొనియాడారు. కార్యక్రమంలో రుద్రంగి సర్పంచ్ గండి నారాయణ, మాజీ జెడ్పిటిసి గట్ల మినయ్య, గడ్డం శ్రీనివాస్,కేశి రెడ్డి నరసారెడ్డి, కోమిరే శంకర్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

**పిట్లం జూన్ 26(జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద డ్రగ్స్ కు నో అనే నినాదంతో బాన్సువాడ రూరల్ సిఐ తిరుపయ్య, స్థానిక ఎస్ఐ ఆంజనేయులు శనివారం ఉదయం 2 కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రన్ లో యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, స్థానిక ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ... మాదకద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది. మత్తు పదార్థాల బారినపడి జీవితాలను పాడుచేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చంద్రశేఖర్,ప్రవీణ్,హెంసింగ్, సీనియర్ నాయకులు, వ్యాపారస్తులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సంగారెడ్డి జాయింట్ కలెక్టర్

**మల్యాల జూన్ 26 (జనంసాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని శుక్రవారం సంగారెడ్డి జాయింట్ కలెక్టర్ మాధురి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు శ్రీకారం

## పెద్దవాల్గోట్ 252వ వార్డులో ఓటర్ల జాబితాల పంపిణీ

**సిరికొండ జూన్ 26 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 252వ బూత్ కు సంబంధించిన ఓటర్ల జాబితాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఓటరికి ఓటర్ల వివరాలను అందజేస్తున్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులు సూచించారు. జాబితాలో పేరు లేకపోవడం, తప్పుగా నమోదు కావడం, చిరునామా మార్పు లేదా ఇతర సవరణలు అవసరమైతే సంబంధిత బీఎల్ఓలు, ఎన్నికల అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు తమ వివరాలను ధృవీకరించుకొని అవసరమైన మార్పులు చేయించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాధర్, బీఎల్ఓలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# పోలీసు-ప్రజల సమన్వయంతోనే గ్రామాభివృద్ధి: ఎస్ఐ

○సిరికొండ ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన మైలారం వీడీసీ కమిటీ సభ్యులు

○శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం అందిస్తామని హామీ

**సిరికొండ జూన్ 26 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని మైలారం గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామ వీడీసీ (విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ) సభ్యులు శుక్రవారం స్థానిక ఎస్ఐ జె. రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తామని తెలిపారు. అనంతరం ఎస్ఐ జె. రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పోలీసు శాఖ, గ్రామ కమిటీలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే గ్రామాభివృద్ధితో పాటు సామాజిక సామరస్యం కూడా బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో కూడా వీడీసీ కమిటీలు కీలక పాత్ర పోషించాలని ఎస్ఐ సూచించారు.




గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వీడీసీ కమిటీ సభ్యులకు ఎస్ఐ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ వీడీసీ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ పట్టణంలో ఘనంగా డీవీకే 4వ వర్ధంతి వేడుకలు

**బోధన్, జూన్ 26 ( జనంసాక్షి ) :**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద శుక్రవారం కామ్రేడ్ డీవీకే 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ, కామ్రేడ్ డివికే భారత దేశ విప్లవోద్యమ నాయకుడని, కమ్యూనిస్టు సిద్ధాంతకర్త అని ఆయన చెప్పింది ఆచరించిన వాడని అతివాదానికి మితవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రజాపంథా మార్గం సరి అయిందని బోధించాడని నిజామాబాద్ జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికుల్ని ఐక్యప్ చేసి సంఘటిత పరిచి అనేక పోరాటాలు చేయించి అనేక విజయాలను సాధించిన దానిలో ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. అదేవిధంగా ఈరోజు దేశంలో పర్యావరణంలో జరుగుతున్న మార్పుల గురించి కూడా ముందుగానే చెప్పి అట్టి విపత్తులను ఎదుర్కొనుటకు, వాటిని అడ్డుకొనుటకు సంసిద్ధం కావాలని తెలిపారు అన్నారు. కామ్రేడ్ డి వి కన్నా ఏ ఆశయాల కోసం అయితే పనిచేశారు వాటిని నెరవేర్చుటకై పోరాటాలు చేయడమే ఆయనకు నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, ఎండి ఇర్షద్, బి.సాయిలు, డి. పోశెట్టి, జి. దేవయ్య, జి. లాలయ్య, గంగారాం, సాయిబాబా, జి. శ్రీను, లక్ష్మణ్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు సమాజమంతా కృషి చేయాలి

**✸యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

**✸ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించాలి: డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్**




**కరీంనగర్ టౌన్, జూన్ 26 ( జనం సాక్షి)**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులు, విద్యార్థులు, యువత, ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్ మాట్లాడుతూ, దేశంలో డ్రగ్స్ వినియోగం రోజురోజుకూ ఆందోళనకర స్థాయికి చేరుకుంటోందని అన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా తమ కార్యకలాపాలను విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు వారి భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. కుటుంబాలు కూడా ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా కొంతమంది చెడు అలవాట్ల వైపు మళ్లడానికి కారణ మవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, కోచింగ్ సెంటర్ల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా పోలీసులు, ఎక్సైజ్ శాఖలు నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. సినిమాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా మాదక ద్రవ్యాలను గ్లామరైజ్ చేసే ధోరణిని అరికట్టాలని, యువతలో శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత పెంపొందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టాలని ఆయన అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాలో డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) కేంద్రాలను ఏర్పాటు చేసి డ్రగ్స్ బారిన పడిన యువతకు ఉచిత వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ తరఫున డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే ఉద్యమాలు కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, కృష్ణ, నాయకులు దినేష్, కౌశిక్, ప్రసాద్, నాగరాజు, మురళి, చిన్ను, జీవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు డిస్కం రద్దు చేయాలి: సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ

**జూన్ 30న విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు**

**కరీంనగర్ టౌన్, జూన్ 26 ( జనం సాక్షి)**




తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్‌పీడీసీఎల్) ఏర్పాటు రైతాంగంతో పాటు సాధారణ, మధ్యతరగతి విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు డిస్కంను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా సంయుక్త సమావేశం శుక్రవారం ముకుందలాల్ మిశ్రా భవన్‌లో యు. శ్రీనివాస్, వర్న వెంకట్‌రెడ్డి, రాయికంటి శ్రీనివాస్ అధ్యక్షవర్గంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. సంపత్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ పంపిణీ సంస్థలకు ఉన్న సుమారు రూ.45 వేల కోట్ల అప్పుల్లో రూ.35 వేల కోట్లను రైతు డిస్కంకు బదిలీ చేయనున్నారని పేర్కొన్నారు. డీటీఆర్‌ల వద్ద స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి, భవిష్యత్తులో వ్యవసాయ పంపుసెట్లకూ స్మార్ట్ మీటర్లు అమలు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టం?2025 కారణంగా రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు అవకాశం కల్పించబడిందని తెలిపారు. క్రాస్ సబ్సిడీ విధానాన్ని బలహీనపరచడంతో పాటు పీక్ అవర్ సమయంలో అధిక విద్యుత్ ఛార్జీలు వసూలు చేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంలను భవిష్యత్తులో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అవకాశముందని, సబ్సిడీలు, ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ వంటి పథకాల విద్యుత్ కనెక్షన్లన్నీ రైతు డిస్కంకు కేటాయించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ అంశాలపై రైతులు, విద్యుత్ వినియోగదారులను చైతన్యపరిచేందుకు మూడు సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి నెల రోజులపాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండల స్థాయి సదస్సులు, గ్రామాల్లో సభలు, పట్టణాల్లో బస్తీ కార్నర్ సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 30న విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను, అలాగే జూలై 1న వీబీజీ (ఎః ఉతీజీఎ ఉ) చట్టం అమలుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, స్విట్జర్లాండ్ తదితర దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతారని నాయకులు పేర్కొన్నారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులతో పత్తి, మొక్కజొన్న, పాల ఉత్పత్తిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, విత్తన చట్టం వల్ల బహుళజాతి విత్తన కంపెనీల ఆధిపత్యం పెరిగి చిన్న, సన్నకారు రైతులపై ఉత్పత్తి వ్యయం మరింత భారం అవుతుందని తెలిపారు. అలాగే వీబీ గ్రామ్-జీ పథకంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాలనే నిబంధన రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపడంతో పాటు గ్రామీణ ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్లు ఎడ్ల రమేష్, కొప్పుల శంకర్, జి. రాజేశం, ఎన్. స్వామి, జి. శ్రీనివాస్, పున్నం రవి, రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్లు గుండేటి వాసు, చెల్పూరి రాములు, బాసిర సంపత్‌రావు, జె. జనార్ధన్‌రెడ్డి, శీలం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్లు మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ సర్వే వివరాలు అందించిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్

**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :**

ఎస్ఐఆర్ లో భాగంగా ఇంటింటికి చేపట్టిన సర్వేలో శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ తనతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను అధికారులకు అందించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేలో తహసీల్దార్ దత్తాద్రి పాల్గొని బిఎల్ఓల పనితీరును పరిశీలించారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ ఆమె భర్త మాజీ సర్పంచ్ మాణిక్ ఎల్లయ్య యాదవ్ లు తమ కుటుంబ వివరాలుతో కూడిన పారాలను బిఎల్ఓ వీణకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాద్రి, రఘు, సాయిబాబా, పిస్క గంగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కుర్నాపల్లి గ్రామంలో ఘనంగా మొహర్రం వేడుకలు

**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామం లో గురువారం మొహర్రం వేడుకలను మైనార్టీ సోదరులతో పాటు హిందూ సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చావడి వద్ద నుండి పీర్లను ఊరేగింపుగా గ్రామం లోని ప్రధాన వీధుల గుండా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, డిసిసి మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఎజాజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్కి సంతోష్ రెడ్డి, గ్రామస్తులు గంగాధర్, విఠల్, మైనార్టీ పెద్దలు మన్నే మియా, లయాఖత్, బషీర్, ఖాజా, గోరే మియా, హష్మత్, గాంధారి హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో గీత కార్మికుడి ఆత్మహత్య

**చందుర్తి ( జనం సాక్షి ):**



ఆర్థిక సమస్యలు తట్టుకోలేక కల్లు గీత కార్మికుడు మెరుపుల రవి (40) శుక్రవారం ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని ఎన్గల్ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రవి గౌడ్ ఉపాధి నిమిత్తం అప్పు చేసి సౌదీ దేశానికి వెళ్ళాడు. గల్ఫ్ లో సరైన పని లభించకపోవడంతో తిరిగి స్వదేశానికి వచ్చి కల్లు గీత కార్మికుడిగా వృత్తిని కొనసాగించాడు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగో వార్డు సభ్యుడిగా మంచి మెజారిటీతో గెలుపొందాడు. మృతునికి భార్య మంజుల, ఇద్దరు కుమారులు ఉన్నారు. రవి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సోదర భావానికి ప్రతీక మొహర్రం హర్రం..

### మొహర్రం వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి..



**ధర్మపురి జగిత్యాల జిల్లా జూన్ 26(జనంసాక్షి) :** మొహర్రం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలో మొహర్రం వేడుకలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తాలో పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా హిందూ, ముస్లీంలు సోదరభావంతో కలిసి పీర్ల పండుగ జరుపుకుంటారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యా దేశంలో భవిష్యత్తు తరాల కోరకు ఇదే సంస్కృతిని కొనసాగించాలని మంత్రి కోరారు.

## గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### ○ పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి..
### ○ విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక మానవహారం నిర్వహించిన పోలీసులు..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలొద్దీన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్ వద్ద గంజాయి,ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ రమేష్ హాజరై విద్యార్థులతో కలిసి మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ, గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని నేరస్తులుగా కాకుండా బాధితులుగా చూడాలని అన్నారు. మత్తువ్యసనానికి గురైన వారిలో ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి,ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా డీ-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు వ్యసనానికి గురైన వారిని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే, వారిని సంబంధిత ఆసుపత్రులు, డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించి వైద్య చికిత్స,కౌన్సెలింగ్, పునరావాసం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యసనాన్ని శిక్షల ద్వారా కాకుండా చికిత్స ద్వారా నిర్మూలించడం సాధ్యమవుతుంద న్నారు. గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొంటూ, డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత,ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ సందర్భంగా కొంతమంది వాహనదారులకు స్వల్ప అసౌకర్యం కలిగినప్పటికీ సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గంజాయి నియంత్రణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ,సమాజ భద్రత కోసం ప్రజలు పోలీసులకు నిరంతరం సహకరించి, సమాచారం అందించాలని కోరారు. డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గోదావరిఖని సబ్‌డివిజన్‌లో మానవహారం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గత ఆరు నెలలుగా పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్-100 లేదా 1908కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజాన్ని, ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మనోహర్, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధిత కళాకారుడు కొమురయ్య కు చీకటి అంజన్న ఆర్థిక సహాయం..

### ○ కళాభిమానులు, దాతలు సాయం అందించాలని విజ్ఞప్తి..
### ○ సిఎంఆర్ఎఫ్ కోసం ఏడాదిగా ఎదురుచూపు ○ ఎమ్మెల్యే స్పందించాలి: సిపిఐ..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ జనగామకు చెందిన సీనియర్ కళాకారుడు, సిపిఐ డివిజన్ నాయకుడు, తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుడు సంబోధు కొమురయ్య గత ఏడాదిగా పక్షవాతంతో బాధపడుతున్నారు. కాలు, చేయి పడిపోవడంతో పనిలేక, ఆదాయం లేక కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న సింగరేణి ఉద్యోగి, సీనియర్ కళాకారుడు, సిపిఐ అనుబంధ తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుడు చీకటి అంజన్న శుక్రవారం కొమురయ్య ఇంటిని సందర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చీకటి అంజన్న మాట్లాడుతూ, కొమురయ్య అనారోగ్యంతో బాధపడడం చాలా విచారకరమని, త్వరగా కోలుకొని తిరిగి పూర్వ స్థితికి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తోటి కళాకారులతో కలిసి కొమురయ్య తన గళాన్ని వినిపించారని గుర్తు చేశారు. నేడు కొమురయ్య కుటుంబ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ఉపాధి లేక ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా మందులు, ట్రీట్మెంట్ కోసం వేల రూపాయలు ఖర్చు అవుతుండటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వం, తోటి కళాకారులు, కళాభిమానులు, దాతలు ముందుకు వచ్చి కొమురయ్యకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి" అని చీకటి అంజన్న విజ్ఞప్తి చేశారు.

**సిఎంఆర్ఎఫ్ కోసం ఏడాదిగా ఎదురుచూపు..**

పక్షవాతానికి గురైన కొమురయ్య కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో స్వంత డబ్బుతో పాటు ఇతరుల వద్ద అప్పు చేసి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రెండు సార్లు తలకు ఆపరేషన్ చేయించుకున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తెలిపారు. అయినప్పటికీ కొమురయ్య ఇంకా కోలుకోలేదని, సంవత్సరం క్రితం స్థానిక ఎమ్మెల్యేకి మెడికల్ బిల్లులతో సహా సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. దరఖాస్తు చేసి ఏడాది గడిచినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎమ్మెల్యే స్పందించి వెంటనే కొమురయ్యకు ఆర్థిక సహాయం అందించాలి" అని రమేశ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ సీనియర్ కళాకారుడు ఆరెల్లి వెంకటి పాల్గొన్నారు.

## పాల డైరీ చైర్మన్ గాకోటయ్య గారి రాజేందర్ రెడ్డి...

**గంభీరావుపేట జూన్ 26(జనంసాక్షి);**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని కరీంనగర్ పాల డైరీ కేంద్ర చైర్మన్ గా శుక్రవారం రోజు కోటయ్య గారి రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, వీరితోపాటు, జి శంకరయ్య, చిట్టెంపల్లి అంజయ్య,ముత్యాల పోసిరెడ్డి, మాడుగుల మహేష్, డైరెక్టర్గా ఎన్నుకున్నారు, వీరికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాల డైరీ అభివృద్ధికి కృషి చేస్తానని, గంభీరావుపేట ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందిస్తామని పాడి రైతులకు అన్ని విధాల తోడ్పాటు ఉంటానని తెలిపారు వీరితోపాటు రైతులు మాజీ డైరెక్టర్ పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**సిరికొండ జూన్ 26 (జనం సాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జూన్ 28, 2026న నిర్వహించనున్న పోలియో దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాల్లో అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి సారి రెండు చుక్కలు వేయించడం ద్వారా పోలియోపై సంపూర్ణ విజయం సాధించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా గడ్కోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సాంద్ర లత శంకర్ పోలియో చుక్కల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ చిన్నారులను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 2న జరిగే ఉద్యమకారుల భూ పోరాటం పోస్టర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రక్షణ సేన రామగుండం ఇంచార్జి అందె సదానందం, పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ వెంకటేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ కలిసి గోదావరిఖనిలో ఉద్యమకారుల భూపోరాట పోస్టర్ ను రిలీజ్ చేయడం జరిగింది ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ జూలై 2 వ తేదీన హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో తెలంగాణ ఉద్యమ కారుల భూపోరాటం సదస్సు నిర్వహించడం జరుగుతుందని,తెలంగాణ రక్షణ సేన మరియు,తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు మరియు ఉద్యమకారులు పెద్దఎత్తున పాల్గొంటున్నారని, పెద్ద ఎత్తున ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి, 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమ కారులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేన నాయకులు ఆవుల రాజేశ్ యాదవ్,నాగరాజు,శ్రీకాంత్ రెడ్డి,సునీల్,అనిల్ ఉద్యమకారుల జేఏసీ నాయకులు పోతు కనకయ్య, దుస్సరవీందర్, చామనపల్లి చంద్రశేఖర్, భోగే రాజేశ్వరి, దేవా అనసూర్య అవుదుర్తి కళావతి, అవుదుర్తి శ్రవణ్ , అంతగిరి సంపత్, సయ్యద్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు

**జగదాంబ తాండా జూన్ 26 (జనం సాక్షి):**
జగదాంబ తాండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది.

ఈ సందర్భంగా సర్పంచ్ మాలవత్ సుగుణ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం మరియు సంక్షేమం గ్రామ పంచాయతీకి అత్యంత ప్రాధాన్యమని, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు నితిన్, గంగాధర్, రవి నాయక్, యువ నాయక్, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యే గారికి, గ్రామ పంచాయతీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల సిబ్బంది, పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# 39వ డివిజన్లో పర్యటించిన మేయర్ మహంకాళి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ 39 డివిజన్ శివాజీ నగర్, కూరగాయల మార్కెట్లో శుక్రవారం నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్ ఆధ్వర్యంలో మేయర్ కూరగాయల మార్కెట్ ను సందర్శించి చికెన్ , మటన్ , ఫిష్ షాపులను తనిఖీ చేశారు. షాపులు శుభ్రంగా ఉంచాలని, గుడారాలు తీసివేసి శుభ్రంగా రేకులను వేసుకొని కొనుగోలుదారులకు సౌకర్యంగా షాపులను శుభ్రతగా ఉంచాలని చెప్పారు. లేనిచో షాపులకు అధిక మొత్తంలో పన్ను విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాలువ లింగస్వామి, గట్ల రమేష్, సింహాచలం తో పాటు వ్యాపారస్తులు పాల్గొన్నారు.




# గ్రామశాఖ అధ్యక్షుడి మాతృమూర్తికి నివాళులర్పించిన డిసిసి ఉపాధ్యక్షుడు

ముత్తారం జూన్ 26(జనంసాక్షి): ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొల విజయ్ మాతృమూర్తి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం స్వగృహంలో కన్నుమూశారు. ఆమెకు 8నీ ఏళు ..విషయం తెలుసుకున్న పెద్దపెల్లి డిసిసి ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం



నాయకులతో కలసి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కీ.శే. లక్ష్మి ఎంతో సౌమ్యురాలు,ధర్మబద్ధమైన జీవితం గడిపారని, గ్రామంలో అందరితో ఆప్యాయంగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షుడు కొల విజయ్ చురుకుగా పాల్గొనడంలో ఆమె ప్రోత్సాహం ఎంతో ఉందని కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చం రావు, గాధం శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ ను అందించడం అభినందనీయం పోచారం సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్

**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :**
బీద కుటుంబాలకు చెందిన చిన్నారులు విద్యను అభ్యసించే అంగన్వాడి కేంద్రాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందించడం అభినందనీయమని



ఎడపల్లి మండలం పోచారం గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పోచారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంకు విద్యుత్ అధికారులు విద్యుత్ మీటరును అమర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఆమె అన్నారు. మరీ ముఖ్యంగా అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించే చిన్నారులకు ఉక్కపోత నుండి ఉపశమనం కలిగించే విధంగా ఉచిత విద్యుత్తును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిలకు సర్పంచ్ నీరజ్ జ్యోతి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు కన్స్ట్రక్షన్ ఏడీఈ తోట.రాజశేఖర్, ఉప సర్పంచ్ జక్కు పూజిత, వార్డు మెంబెర్స్ తాడెం మమత, దండెం సాయిలు, విడిసి క్యాషియర్ ఒడ్డెటి లక్ష్మీనారాయణ, బజానోళ్ల నవీన్, శంకర్, ప్రేమానంద్, గోపి, యశ్వంత్, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# 26 నుంచి జూలై 2 వరకు జాతీయ విద్యుత్ సేఫ్టీ వారోత్సవాలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
జాతీయ విద్యుత్ సేఫ్టీ వారం 2026 సందర్భంగా తెలంగాణ ఎస్ టి పి ఎస్ జూన్ 26, 2026 ఉదయం 09:00 గంటలకు తెలంగాణ సర్వీస్ బిల్డింగ్ ముందు ఓపెన్ కార్ పార్కింగ్ ప్రాంతంలో విద్యుత్ సేఫ్టీ ప్రారంభోత్సవం మాస్ పెప్ టాక్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సి. కె.సామంత, హెచ్ ఓ పి (ఆర్ అండ్ టి), ముకుల్ రాయ్, జిఎం (ఓ అండ్ ఎం), అవిజిత్ దత్తా, జిఎం (సీఎం అండ్ ఏటీఎం) బినాయ్ జోష్, జిఎం (పి) స్వాగతం పలికారు..వారం పొడవునా జరిగే ఈ వారం నాయకత్వం, విద్యుత్ సేఫ్టీ ప్రాధాన్యతను బలోపేతం చేయడం మరియు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ప్రాక్టివ్ సేఫ్టీ కల్చర్ ని పెంపొందించడమే లక్ష్యం. ఈ కార్యక్రమంలో, పాల్గొనే వారు సురక్షిత పనితీరు అనుసరించేందుకు, పని ప్రదేశంలో విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సమూహంగా ప్రమాణం చేస్తారు.అన్ని ఉద్యోగులు తమ తగిన బృందాలు కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని సురక్షిత వారం ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనాలని అధికారులు సూచించారు.

# ఎన్యుమరేషన్ ఫార్మ్ స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు సునీల్



**గన్నేరువరం, జూన్ 26 (జనంసాక్షి):**
ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం మండల కేంద్రంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునీల్ బిఎల్ఓ ఇక్కుర్తి రేణుక నుండి ఎన్యుమరేషన్ ఫామ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లతో పాటు కొలుపుల అనిల్, బొడ్డు మహేష్, బొడ్డు సత్తయ్య, కొలుపుల రవి లు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకం

ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) : వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఎడపల్లి మండలం తానాకలాన్ గ్రామంలో శుక్రవారం గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు పాడిపంటలు పండాలని గ్రామస్తులు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ బాసర పుణ్యక్షేత్రం నుండి తీసుకొని వచ్చిన గంగాజలంతో గ్రామంలోని గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, గ్రామ పెద్దలు సూర కిరణ్, ఆకుల సురేష్, పాల్ద రాజ రెడ్డి, గుండ శ్రీనివాస్, దేవేందర్, పాల్ద శ్రీనివాస్, సాకలి లడ్డు, సంతోష్, ముఖేష్, బిల్ల అనిల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

